


వసంత రాజుని క్రీగంట చూసింది.

ఎదకంగా తననే చూస్తున్న రాజు చూపుల వాడికి వసంత సిగ్గుతో మొగ్గయింది.

"ముత్తానికి ఎంతో శ్రమపడి మీరు వచ్చినందుకు, ... అమ్మాయి అ బ్బా యి కి నచ్చినందుకు, నాకెంతో సంతోషంగా ఉంది. ఇక ఆ లాం ఛ నా ల విషయం కూడా మాట్లాడేసుకుంటే..." అని అర్ధోక్తిలో ఆగేరు వెంకటరావుగారు.

ఎమ్మే ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యి, స్టేట్ బ్యాంకులో ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆ గుండెల మీద కుంపటిని, ఎలా దింపుకోవాలో తెలియక సతమత మై పో తు న్నా రు అయన, నాలుగేళ్ళుగా. అమ్మాయి కన్నా కాస్తంత ఎక్కువ చదివినవాడు కావాలంటే ఈరోజుల్లో సాధ్యమా ?

"దానికేముందండీ! అన్నీ మీకు తెలిసిన విషయాలేకదా ? అ బ్బా యి ని మైసూర్‌లో డొనేషన్ కట్టి యింజనీరింగ్ చదివించడానికీ ఎంతవు తుందో మీకు తెలియనిది కాదు. తర్వాత ఫారిన్ వెళ్ళి వచ్చాడు కదా ... అంతే కాకుండా ప్రస్తుతం కోల్ ఇండియా లో మంచి పొ జి ష న్లో ఉన్నాడు మా వాడు. అన్నీ ఆలోచించి .. మీరే ..." సుబ్బారావుగారు, సావధానంగా కిళ్ళీ నములుతూ శెలవిచ్చారు.

ఎంతో బాగా కంఠోపారం వచ్చేసిన తర్వాత, పదో ఎక్కం అప్పజెపుతున్న ఐదో కా సు కుర్రాడి ముఖంలోని కా న్ఫి డె న్స్ ఆయనలో కనబడింది వెంకటరావుగార్కి.

అన్నివిధాలా, అమ్మాయికి తగినసంబంధం, కట్నం రూపేణా చెడిపోడం ఆ య న కి ససేమిరా యిష్టం లేదు

ఇవేమీ పట్టించుకోకుండా, వసంతని ఏవేవో ప్రశ్నలు, అభిరుచులు, కళల్లో నైపుణ్యం, ఉద్యోగ విషయాలు ఎడతెరిపి లేకుండా గుస గుసల భాషలో తెగ అడిగేస్తున్నాడు రాజు.

అ, ఆ, ఉ, ఊ లతో ఎంతో అణుకువతో సమాధానాలు చెప్తోంది వసంత. బేంక్‌లో ఆఫీసర్‌గా అందర్నీ దడదడలాడింస్తే తను ఈ పెళ్ళికొడుకుల ముందు, ఎందుకిలా చిన్నపిల్లలా మారిపోతుందో తనకే అర్థం అవదు.

"అబ్బే ! నలభై వేలా ... అసలు కుదరదండీ ! వాడిని ఆ రోజుల్లో కాలేజీలో పెట్టడానికే ఇరవై వేలు డొనేషన్ కట్టాల్సి వచ్చింది. కనీసం ఎనభై వేలయినా ఇచ్చుకోలేకపోతే ... మీరు మమ్మల్ని క్షమించాలి..." అన్నారు సుబ్బారావుగారు దృఢంగా.

వెంకటరావుగారు, ఇంకా తా క ట్టు పెట్టడానికీ, అమ్మడానికీ వీలుగా ఉన్న ఆస్తిపాస్తుల్ని లెక్క వేసుకుంటున్నారు.

సుబ్బారావుగారు అప్పటికే ఇరవై వేలు తగ్గించినందుకు తెగ బాధపడి పోతున్నారు.

ఇవేమీ పట్టించుకోకుండా, శివాలయంలో శివుని వాహనంలా హుందాగా కూర్చొని, మాటలు మిగలక పోవడంవల్ల, అంతకు ముందు నోట్లో వేసుకున్న వక్కపొడిని నెమ్మదిగా నెమరు వేస్తున్నట్టు తింటూ కూర్చొన్నాడు రాజు.

"ఎనభై నా శక్తికి మించిన పని.

## మాట్లాడే సైరన్!

సైరన్లు కాలాన్ని సూచించడానికి ఉపయోగిస్తారు. అత్యవసరసమయాల్లో ఈ హెచ్చరికలను విపులంగా విన్పించడానికి పశ్చిమ జర్మనీలో మాట్లాడే సైరన్లు తయారు చేస్తున్నారు ఈ రకం సైరన్లు మామూలుగా 'కూత' ఏర్పడటమే కాకుండా అత్యవసర పరిస్థితిని గురించి వివరంగా ప్రకటనలు చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తుంది దీనిని జేడిన్ ఉటెన్‌బర్గ్‌లో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నారు.

ఏభైతో సర్దుకొని, మా అమ్మాయిని మీ యింటో పడేసుకొని.. నన్ని బంధాల నుండి విముక్తుడ్ని చేయండి.. " వెంకట్రావుగారు, సుబ్బారావుగారి చేతుల్ని కాళ్ళ పట్టుకున్నట్లు పట్టుకున్నారు ప్రాధేయపడుతూ

"క్షమించండి . ఈ విషయంలో ... ఇక తగ్గడం నా వల్ల కాదు..." సుబ్బారావుగారు తన పాట ఒక వేయి కూడా తగ్గించేటట్లు లేరు

అప్పుడే ఫ్లయిట్‌లో వచ్చిన రాజు కొంపదీసి, చెవుల్లోని దూది తీయలేదేమో నన అనుమానం వచ్చింది వసంతకి, చిరునవ్వులు చిందిస్తూ కూర్చొన్న రాజుని చూసే సరికి.

వెంకటరావుగారు ఖిన్నుడై తలవంచుకున్నాడు.

"చూడండి...! మా నాన్న మిమ్మల్ని కొనడానికి ... అన్నీ అమ్మేసుకుందుకి సిద్ధమయినా, ఏభై వేలు మాత్రమే కూడేయి. మిగిలిన డబ్బు సమకూర్చడం ఆయనకి తలకి మించిన పని

నేను మీకు నచ్చాను కదా! నాదో చిన్న రిక్వెస్టు మీ ఫాదర్‌ని కన్విన్స్ చేసి...మిమ్మల్ని ఆయన "ఈజీ ఇన్‌స్టాల్ మెంట్స్"లో అమ్మగలరేమో కనుక్కుంటే..."

వసంత అర్థోక్తిగా ఆగింది.

అంతవరకూ లేడిపిల్లలా కూర్చున్న వసంతలోని పులిపిల్లని చూసి ... రాజుకి ముచ్చెమటలు పోసాయి.

సుబ్బారావుగారు ఆ మాటల్ని వినేలేదు

వెంకటరావుగారు తల పట్టుకొని కుర్చీలో కూలబడారు. *



YUVRAJ
MULTI-MIX
MIXER-CUM-GRINDER
WITH STAINLESS STEEL JAR & STAINLESS STEEL GRINDER



FIRST TIME
★ Stainless Steel Jar & Stainless Steal Grinder with Stainless Steel Blades.
★ A complete Kitchen Machine
★ Double Speed
★ One year guarantee
★ Beautiful foam Packing
★ A Beautiful gift with the Mixer

Actual Price Rs. 550
But now only for Rs. 280

Inclusive postage packing & taxes etc.
Get it at your home by writing a letter to our company. Please write us in English only.
Need of Every good home
YUVRAJ MIXER-CUM-GRINDER

JHONSON & C
POST BOX NO. 6865 RAJOURI
NEW DELHI
(A-4)

వీరు ప్రతి సం॥రూ. 5,100/- స్కాలర్‌షిప్ పొందుచున్నారు.
మీ అబ్బాయికూడా యెందుకు పొందకూడదు ?



అరుణ్‌కుమార్ వెంకటేశ్వరరావు జయదేవ్‌కృష్ణ శేఖర్ ఆదిత్య

* 2 మాసముల మా ప్రత్యేక శిక్షణతో వీరు "సైనిక్ స్కూల్" కోరుకొండకు సెలక్టు అయినారు.
* బాలురు 10—12 సం. వయస్సు వారు, 5, 6వ తరగతి చదువుచూ "సైనిక్ స్కూల్" ప్రవేశ పరీక్ష వ్రాయండి.
* ప్రతి రోజు సా. 6—8 నందు శిక్షణ కలదు. ( English తెలుగు Media లో)
* " విజయవాడలో ఈ శిక్షణ మొట్ట మొదట ప్రవేశపెట్టిన సంస్థ ఇదే "—ఉత్తమ శిక్షణ నిచ్చే సంస్థ కూడా ఇదే!

హాస్టలు వసతి పరిమితము — వెంటనే సంప్రదించండి.

VIJAYASANTHI TUTORIALS

డా॥ కృష్ణకుమారి హాస్పిటల్ ప్రక్కన
సూర్యారావుపేట : : విజయవాడ—520002.

గమనిక :—B. A. B. Com. "ఎంట్రన్స్"కు Oral Postal శిక్షణ కలదు.
L L. B. (Professional) Postal కలదు Prospectus Rs 5/ M.O

SUVARNA